చోరీ కేసుల్లో నిందితుల అరెస్టు

- నలుగురిపై కేసు నమోదు
- ఇద్దరి అరెస్టు, పరారీలో మరో ఇద్దరు
- రూ.5.60 లక్షల విలువైన సొత్తు స్వాధీనం
- అడిషనల్ ఎస్పీ జోగుల చెన్నయ్య వెల్లడి

నిందితుల అరెస్టు చూపుతున్న అడిషనల్ ఎస్పీ చెన్నయ్య, దొంగల నుంచి స్వాధీనం చేసుకున్న నగలు

మహబూబాబాద్, ఫిబ్రవరి 8 : ఐదు చోరీ కేసుల్లో నలుగురిపై కేసు నమోదు చేసి, ఇద్దరిని అరెస్ట్ చేశామని మహబూబాబాద్ అడిషనల్ ఎస్పీ జోగుల చెన్నయ్య తెలిపారు. మరో ఇద్దరు పరారీలో ఉండగా, వారి రూ.5.60 లక్షల విలువైన 12 తులాల బంగారు ఆభరణాలు, 53 తులాల వెండి, బైక్‌ను స్వాధీనం చేసుకున్నామన్నారు. గురువారం జిల్లా కేంద్రంలోని టౌన్ పోలీస్ స్టేషన్ కాన్ఫరెన్స్ హాల్‌లో కేసు వివరాలను ఆయన వెల్లడించారు. అడిషనల్ ఎస్పీ కథనం ప్రకారం.. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా సత్యనారాయణపురం శివారు యాసంబైలుకు చెందిన పొన్నాల శివశంకర్ చిన్నప్పుడే చదువుమానేసి, వ్యసనాలకు బానిసై చోరీలు చేసేవాడు. ఈ క్రమంలోనే అదే జిల్లాకు చెందిన పందిరి వెంకటేశ్వర్లు, ప్రశాంత్, రమేశ్, తిరుపతిరావు, దాసరి జంపయ్య, శివకృష్ణతో కలిసి ఖమ్మం, కొత్తగూడెం, పాల్వంచ, హైదరాబాద్, ఆంధ్రప్రదేశ్‌లోని నెల్లూరు ప్రాంతాల్లో చోరీలకు పాల్పడ్డాడు. అనంతరం కొన్ని రోజులు కన్నా రేణుకతో మహబూబాబాద్‌లో ఉంటూ రాంచంద్రాపురం కాలనీలో, ఈదులపూసపల్లిలో, నం దనాగార్డెన్ దగ్గరలోని గోపాలపురం, హౌసింగ్ బోర్డు కాలనీల్లో చోరీలకు పాల్పడ్డారు. కాజేసిన నగలను కేసముద్రం, మహబూబాబాద్ ముత్తూట్ ఫైనాన్స్‌లో కుదువపెట్టి డబ్బులు తీసుకున్నాడు. ఆ తర్వాత కొత్తగూడెం వెళ్లి అక్కడ ఓ బైక్‌ను దొంగిలించాడు. మహబూబాబాద్‌లో చోరీలు చేసి కాజేసిన నగలను అమ్మేందుకు వరంగల్‌కు అతడి సన్నిహితుడు ఎడ్ల సుమన్‌తో కలిసి బైక్‌పై వెళ్తున్న క్రమంలో పట్టణంలోని సిద్ధార్థ వీధి వద్ద తనిఖీలు చేస్తున్న టౌన్ ఇన్‌చార్జి సీఐ బానోత్ రమేశ్, ఎస్సై రామారావుకు పట్టుబడ్డారు. వారిని అదుపులోకి తీసుకొని విచారించగా మహబూబాబాద్‌లో చోరీ చేసిన నగలను వరంగల్‌లో అమ్మేందుకు వెళ్తున్నామని ఒప్పుకున్నారు. వారి నుంచి 12 తులాల బంగారు, 53 తులాల వెండి ఆభరణాలను స్వాధీనం చేసుకుని బైక్‌ను సీజ్ చేశామని అడిషనల్ ఎస్పీ తెలిపారు. శివశంకర్, సుమన్‌ను అరెస్టు చేశామని, చోరీల్లో భాగస్వామ్యులైన కన్నా రేణుక, దాసరి జంపయ్య పరారీలో ఉన్నట్లు చెప్పారు. దొంగలను చాకచక్యంగా పట్టుకున్న టౌన్ ఇన్‌చార్జి సీఐ బానోత్ రమేశ్, ఎస్సై రామారావు, సిబ్బంది కముటం సుధీర్, రాజును ఎస్పీ సంగ్రామ్ సింగ్ జీ పాటిల్ అభినందించినట్లు ఏఎస్పీ తెలిపారు. రివార్డులను అందజేశారు. ఈ సమావేశంలో డీఎస్పీ సత్యనారాయణ పాల్గొన్నారు.

కురవి: విద్యార్థుల సామర్థ్యాన్ని పరిశీలిస్తున్న అదనపు కలెక్టర్

ప్లాస్టిక్ రహిత సమాజానికి పాటుపడాలి

మహబూబాబాద్, ఫిబ్రవరి 8 : ప్లాస్టిక్ రహిత సమాజానికి ప్రతి ఒక్కరూ పాటు పడాలని అదనపు కలెక్టర్ లెనిన్ వత్సవ్ టొప్పో అన్నారు. గురువారం ఆయన ఐడీవోసీలోని అదనపు కలెక్టర్ చాంచర్‌లో తెలంగాణ రాష్ట్ర కాలుష్య నియంత్రణ మండలి ఆధ్వర్యంలో ప్లాస్టిక్ కవర్ల నిషేధంపై రూపొందించిన పోస్టర్లను పర్యావరణ పరిరక్షణ విభాగం అధికారులతో కలిసి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ... మేడారం సమ్మక్క- సారలమ్మ జాతరకు ఆర్టీసీ బస్సుల్లోనే ప్రయాణికులు వెళ్లాని సూచించారు. సాధ్యమైనంత వరకు ప్లాస్టిక్ కవర్ల వినియోగాన్ని తగ్గించాలన్నారు. ప్లాస్టిక్ కవర్లు విక్రయించే వ్యాపారులను గుర్తించి జరిమానా విధించాలన్నారు. ఈ కార్యక్రమంలో పరిశ్రమల శాఖ అధికారి సత్యనారాయణ, పంచాయతీ అధికారి హరిప్రసాద్, డీపీఆర్వో శ్రీనివాస్‌రావు, పర్యావరణ శాఖ ఏఈ సుభాష్ పాల్గొన్నారు.

లింగ్యా తండా(కె)లో పర్యటన..

కురవి: ఈ నెల 7 నుంచి 15వ తేదీ వరకు చేపట్టిన స్పెషల్ డ్రైవ్‌లో భాగంగా రెండో రోజు గురువారం కురవి మండలంలోని లింగ్యా తండా(కె)లో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ లెనిన్ వత్సవ్ టొప్పో అధికారులతో కలిసి పర్యటించారు. ముందుగా పంచాయతీ కార్యాలయాన్ని సందర్శించి రికార్డులను తనిఖీ చేశారు. కార్యాలయాన్ని శుభ్రంగా ఉంచాలని అధికారులను ఆదేశించారు. పాఠశాలలకు వెళ్లి మరుగుదొడ్లను పరిశీలించారు. అనంతరం అంగన్‌వాడీ కేంద్రాన్ని వెళ్లారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్లాస్టిక్ రహిత సమాజంగా తీర్చిదిద్దేందుకు అధికారులు సమన్వయంతో పని చేయాలన్నారు. ఆయన వెంట కురవి మండల ప్రత్యేకాధికారి నరసింహస్వామి, తహసీల్దార్ సునీల్‌రెడ్డి, ఎంపీడీవో సరస్వతి, పంచాయతీ సెక్రెటరీ శైలజ, సర్పంచ్ ధరావత్ రవి, ఉపాధ్యాయుడు రాములు పాల్గొన్నారు.

తొర్రూరు : పాఠశాలలో శ్రమదానం చేస్తున్న ప్రత్యేకాధికారి వెంకటేశ్వర్లు

పరిసరాల శుభ్రతతోనే సంపూర్ణ ఆరోగ్యం

డోర్నకల్, ఫిబ్రవరి 8 : పరిశుభ్రతోనే సంపూర్ణ ఆరోగ్యం లభిస్తుందని చాప్ల తండా గ్రామ పంచాయతీ స్పెషల్ ఆఫీసర్, ఎంపీవో మీర్జా మున్వర్ బేగ్ అన్నారు. గురువారం మండలంలోని చాప్లతండాలో స్పెషల్ డ్రైవ్‌లో భాగం గా రెండో రోజు శ్రమదానం కార్యక్రమం నిర్వహించారు. రోడ్లపై చెత్తాచెదారం తొలిగించారు. డ్రైనేజీలను క్లీన్ చేశారు. పంచాయతీ కార్యదర్శి సంపత్, సీసీ స్వర్ణలత, గ్రామ పంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.

తొర్రూరు : పరిసరాలను శుభ్రంగా ఉంచుకోవాలని గ్రామ ప్రత్యేకాధికారి తుమ్మ వెంకటేశ్వర్లు సూచించారు. గురువారం మండలంలోని అమ్మాపురం పాఠశాలలో స్పెషల్ డ్రైవ్‌లో భాగంగా రెండో రోజు శ్రమదానం కార్యక్రమం నిర్వహించారు. పాఠశాలతో పాటు గ్రా మాల్లోని పరిసరాలను శుభ్రంగా ఉంచుకోవాలన్నారు. గ్రామ అధికారులు, యువకులు, మహిళలు ముందు వరుసలో ఉండాలన్నారు. పంచాయతీ కార్యదర్శి శ్రావణి, ప్రాథమిక పాఠశాల హెచ్‌ఎం మురళీకృష్ణ, ఉపాధి హామీ ఫీల్డ్ అసిస్టెంట్ యాకయ్య, అంగన్‌వాడీ టీచ ర్లు కవిత, సరోజన, అలివేలు, పద్మ, వీవోఏలు మమత, మాధవి, రాధిక, పంచాయతీ సిబ్బంది సుభద్ర, అశోక్, వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

ప్రకటన

ఇందుమూలముగా నాక్లయింటు అయిన శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్, **మరిపెడ బ్రాంచ్** వారు ఇచ్చిన బొగట్టా ప్రకారం యావన్మందికి తెలుపునది. ఈ క్రింది షెడ్యూలు చూపిన స్థిరాస్తిని రిజిస్టర్ తనఖా చేయించుకొని **మేసగల్ల విజయ,** W/o:మేసగల్ల దేవదాసు, వయస్సు : 36 సం||లు, వృత్తి : గృహిణి, నివాసం : ఇ.నెం. 3-73, చిన్నగూడూరు, చిన్నగూడూరు మం||, మహబూబాబాద్ జిల్లా గారికి ఋణం ఇప్పుటకు నిర్ణయించుకున్నారు. కావున సదరు వ్యవహారమునకు సంబంధించి సదరు షెడ్యూల్ స్థిరాస్తిపై ఎవరికైననూ ఎటువంటి జప్తులు చార్జీలు, క్లెయిములు, తనఖాలు అగ్రిమెంట్లు, కోర్టు వివాదములు తదితర అభ్యంతరములు ఉన్నయెడల నేటి నుండి 5 రోజులలో ఈ క్రింద చూపిన చిరునామకు వ్రాతపూర్వకముగా తెలియజేయగలరు. తదుపరి వచ్చు అభ్యంతరములకు నా క్లయింటు బాధ్యులు కారు.

షెడ్యూలు ఆస్తి : గ్రామపంచాయితీ చిన్నగూడూరు, మండలం, మండల పరిషత్తు చిన్నగూడూరు, జిల్లా, జిల్లా పరిషత్తు మహబూబాబాద్, జిల్లా రిజిస్ట్రారు వరంగల్, సబ్ రిజిస్ట్రారు మహబూబాబాద్ వారి పరిధిలో గల చిన్నగూడూరు గ్రామ పరిధిలోని గృహము డోర్ నెం. 3-73C/1నకు చెందిన ఆర్.సి.సి. పై కప్పు గల గృహము నిర్మిత విస్తీర్ణము : 832.00 చ||ఫీట్లు గృహముతో యుక్తముగా మొత్తం స్థల విస్తీర్ణం : 243.26 చ||గ||లు, సమము : 203.39 చ||మీ||లు సదరు గృహములో విద్యుత్ మీటర్, నల్లా కనెక్షన్ ల్యాట్రిన్, బాత్రూమ్, బావి సదుపాయం కలదు. అన్ని గోడలు స్వంత గోడలు, **డాక్యుమెంట్ నెం. 14040/2023** గా గల ఆస్తికి హద్దులు :**తూర్పు**: దాత గారి స్థలము, **పడమర**: కాలువ, **ఉత్తరం** : దాత గారి స్థలము, **దక్షిణము** : ఆర్ & బి రోడ్డు.

జి.హరేందర్ రెడ్డి
అడ్వకేట్, ఖమ్మం. సెల్ : 9848022542

వైద్య సిబ్బందిని నియమించాలి

గార్ల, ఫిబ్రవరి 8 : గార్ల సీహెచ్‌సీలో వైద్య సిబ్బందిని వెంటనే భర్తీ చేయాలని సీపీఎం నాయకులు గురువారం వైద్యశాల ఎదుట ధర్నా నిర్వహించారు. అ నంతరం సీపీఎం నాయకుడు కందునూరి శ్రీనివాస్ మాట్లాడుతూ.. వైద్య విధాన పరిషత్‌లో ఉన్న కమ్యూనిటీ ఆరోగ్య కేం ద్రంలోని వైద్య సిబ్బంది లేక రోగులు ఇబ్బంది పడుతున్నారని అన్నారు. కలెక్టర్, డీఎంహెచ్‌వో స్పందించి వెంటనే వైద్య సిబ్బంది నియమించాలని కోరారు. ఈ కార్యక్రమంలో సీపీఎం నాయకులు వీరభద్రం, నాగరాజు, గోవింద్ పాల్గొన్నారు.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్

WANTED

jobs Apply Now!

★ త్రివేణి హోంకేర్, హైదరాబాద్ నందు వృద్ధులను, పేషెంట్స్‌ను చూసుకొనుటకు వర్కర్స్, నర్సులు కావలెను. ఉచిత వసతి, భోజనం. జీతం: 18K. 9160900024 / 9640400073.
NT-319433

CHANGE OF NAME

★I, GOLI PULLAIAH (Old Name), R/o. H.No. 2-121, Jayapuram (V), Narsimhulapeta (Mdl.), Mahabubabad (Dist.)- 506324, T.S., Changed My Name as GOLI PULLA REDDY (New Name) S/o. GOLI VENKATA NARSAIAH.
NTW-5688

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

అతి తక్కువ ఖర్చు అత్యధిక ప్రచారం

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్

4 లైన్ల బ్లాక్ అండ్ వైట్ ప్రకటన కేవలం 200/- మాత్రమే

4 లైన్ల బ్లాక్ అండ్ వైట్ 4 ప్రకటనలకు కేవలం 600/- మాత్రమే

ప్రతి అదనపు లైన్‌కు 50/- మాత్రమే

ప్రకటనల విభాగం : 9182777552

HANAMKONDA	WARANAGAL
9182777563	9182777556
9182777618	9182777557
9182777213	9182777558

JAYASHANKAR BHUPALPALLY - 9182777559
MULUGU - 9182777135
MAHABUBABAD - 9182777554
JANGAON - 9182777565

నిరసన తెలుపుతున్న సీపీఎం నాయకులు

కేంద్రం నియంతృత్వ విధానాలను వ్యతిరేకించాలి

గార్ల, ఫిబ్రవరి 8: కేరళ రాష్ట్ర ప్రభుత్వంపై కేంద్రం అనుసరిస్తున్న నియంతృత్వ విధానాన్ని వ్యతిరేకించాలని సీపీఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యుడు శ్రీనివాస్ అన్నారు. గురువారం మండల కేంద్రంలోని నెహ్రూ సెంటర్‌లో సీపీఎం నాయకులు నిరసన చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... పార్లమెంట్ ఎన్నికల్లో మోదీ ప్రభుత్వానికి ప్రజలు గుణపాఠం చెప్పాలని అన్నారు. సీపీఎం నాయకులు గోవింద్, భాగం లోకేశ్వరావు, ఉపేందర్, వీరభద్రం, మౌలానా పాల్గొన్నారు.

ప్రభుత్వ స్థలాలను విక్రయిస్తే కఠిన చర్యలు

కలెక్టర్ అద్వైత్‌కుమార్ సింగ్

మాట్లాడుతున్న కలెక్టర్ అద్వైత్‌కుమార్

మహబూబాబాద్, ఫిబ్రవరి 8 : ప్రభుత్వ స్థలాలను విక్రయిస్తే కఠిన చర్యలు ఉంటాయని కలెక్టర్ అద్వైత్‌కుమార్ సింగ్ హెచ్చరించారు. గురువారం కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాల్‌లో భద్రాచలం ఐటీడీఏ ప్రాజెక్టు డైరెక్టర్ ప్రతీక్‌జైన్, అదనపు కలెక్టర్ లెనిన్ వత్సవ్ టొప్పోతో కలిసి గిరిజనుల సమస్యలపై సంబంధిత అధికారులతో ఆయన సమీక్షించారు. కలెక్టర్ మాట్లాడుతూ.. ప్రభుత్వం అ ర్హులైన గిరిజనులకు అందజేసిన ప్రభుత్వ స్థలాలను ఆక్రమించినా, విక్రయించినా సంబంధిత వ్యక్తులపై చర్యలు తప్పవన్నారు. గార్ల, బయ్యారం మండలాల్లో గిరిజనులు ఎదుర్కొంటున్న సమస్యలపై సంబంధిత అధికారులు దృష్టి సారించాలన్నారు. అదేవిధంగా కోర్టు ద్వారా పరిష్కారమైన గిరిజన రైతుల భూముల వివరాలను రెవెన్యూ రికార్డుల్లో నమోదు చే యాలన్నారు. దీంతో వారికి రైతు బంధు, బీమా పథకా లు వర్తిస్తాయన్నారు. ట్రైబల్ వెల్ఫేర్ ఉపసంచాలకుడు ఎర్రయ్య, మహబూబాబాద్ ఆర్డీవో అలివేలు, గార్ల, బయ్యారం తహసీల్దార్లు స్వాతిబిందు, ఇమ్మానుయేల్, ఎంపీడీవోలు రవీందర్, సత్యనారాయణరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ఇంటింటా సర్వేను బాధ్యతాయుతంగా చేపట్టాలి

సర్వేను పరిశీలిస్తున్న ప్రత్యేకాధికారి ఖుర్షీద్

పెద్దవంగర, ఫిబ్రవరి 8 : ప్రజాపాలన దరఖాస్తుల ఇంటింటా సర్వేను క్షేత్రస్థాయిలో బాధ్యతాయుతంగా చేపట్టాలని మండల ప్రత్యేకాధికారి సయ్యద్ ఖుర్షీద్ సూచించారు. గురువారం మండలంలోని అన్ని గ్రామాల్లో నిర్వహిస్తున్న సర్వేను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజాపాలన దరఖాస్తుల్లో గ్యాస్ కనెక్షన్ నంబర్ సరిగా నమోదు చేసుకోలేదని, వారి గ్యాస్ కనెక్షన్ నంబర్‌ను మళ్లీ నమోదు చేయాలని రాష్ట్ర ప్రభుత్వం ఆదేశించిందని తెలిపారు. ఈ ప్రక్రియ ఈ నెల 10వ తేదీ వరకు కొనసాగుతుందని తెలిపారు. గ్యాస్ కనెక్షన్ నంబర్ సరిగా లేని లబ్ధిదారులు పంచాయతీ కార్యదర్శులకు, సర్వే సిబ్బందికి సహకరించాలని కో రారు. ఎంపీడీవో వేణుగోపాల్‌రెడ్డి, ఆ యా గ్రామాల పంచాయతీ కార్యదర్శులు, అంగన్‌వాడీ టీచర్లు పాల్గొన్నారు.

చేపల వేటకు వెళ్లి మత్స్యకారుడి మృతి

కొత్తగూడ, ఫిబ్రవరి 8 : చేపల వేటకు వెళ్లి మత్స్యకారుడు మృతిచెందిన ఘటన మండలంలోని మొండ్రాయిగూడెం శివారు పాకాల చెరువులో గురువారం జరిగింది. స్థానికుల కథనం ప్రకారం.. కొత్తగూడ మండలంలోని పొగుళ్లపల్లి గ్రామానికి చెందిన ఇరబోయిన స్వామి (50) మొండ్రాయిగూడెం శివారు పాకాల చెరువులో చేపలు పట్టేందుకు దిగాడు. ఈ క్రమంలో కాళ్లు, చేతులకు వల చుట్టకొని మునిగిపోయాడు. స్వామి ఎంతకూ ఇంటికి రాకపోవడంతో చెరువు వద్దకు వెళ్లి చూసే సరికి మృతిచెంది కనిపించాడు. ఎస్సై నగేశ్ ఘటనా స్థలానికి చేరుకొని మృతదేహాన్ని పోస్టుమార్టానికి తరలించారు. స్వామికి భార్య, ఇద్దరు కుమారులు ఉన్నారు అతడి కొడుకు రాజు ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు ఎస్సై తెలిపారు.

మాట్లాడుతున్న జిల్లా రైతు సంఘం ప్రధాన కార్యదర్శి శెట్టి వెంకన్న

గ్రామీణ భారత్ బంద్‌ను జయప్రదం చేయాలి

డోర్నకల్, ఫిబ్రవరి 8 : దేశవ్యాప్తంగా ఈ నెల 16న గ్రామీణ భారత్ బంద్‌ను జయప్రదం చేయాలని రైతు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి శెట్టి వెంకన్న పిలుపునిచ్చారు. గురువారం డోర్నకల్ పట్టణంలోని అశోక్ భవన్‌లో వివిధ పార్టీల నాయకులతో రౌండ్ టేబుల్ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం అనుసరిస్తున్న అప్రజాస్వామిక విధానాలను అరికట్టాలన్నారు. గ్రామీణ భారత్ బంద్‌లో భాగంగా డోర్నకల్ పట్టణంలో 12న బైకు ర్యాలీ, 14న ఇంటింటికీ ప్రచారం,16న గ్రామీణ భారత్ బంద్ నిర్వహించనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో రైతు సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు బొబ్బ వెంకటరెడ్డి, సీఐటీయూ మండల కార్యదర్శి దాసరి మల్లేశం, కాంగ్రెస్ పార్టీ జిల్లా ఉపాధ్యక్షుడు బత్తుల శ్రీనివాస్, సీపీఎం మండల కార్యదర్శి ఉప్పెనపల్లి శ్రీనివాస్, సీఐటీయూ నాయకులు బొమ్మన అశోక్, కాంగ్రెస్ నాయకులు సుమీర్ చంద్ జైన్, ఎల్లావుల హరికృష్ణ, కేవీపీఎస్ నాయకులు వెంకటరాములు, సీవీఆర్, రాజేందర్, పాల్గొన్నారు.

అప్పుడు 48.. ఇప్పుడు 36 రోజులు

ఖాళీగా మహబూబాబాద్ టౌన్ ఎస్‌హెచ్‌వో సీటు

మహబూబాబాద్, ఫిబ్రవరి 8 : మహబూబాబాద్ టౌన్ పోలీస్‌స్టేషన్‌లో వివాదాస్పదంగా బదిలీ అయిన ఇద్దరు సీఐల పరిస్థితి ఒకేలా ఉంది. 2016లో మహబూబాబాద్ టౌన్ సీఐగా పని చేసిన నందిరాంనాయక్ బదిలీ అయిన తర్వాత 48 రోజులు సీటు ఖాళీగానే ఉంది. తాజాగా, ఇక్కడ పని చేసిన సీఐ సతీశ్ సైతం బదిలీ అయి 36 రోజులు దాటినా మహబూబాబాద్ టౌన్ సీటుకు ఏ సీఐ కూడా రాకపోవడం గమనార్హం. అప్పుడు సీఐగా పనిచేసి బదిలీపై వెళ్లిన నందిరాం నాయక్, ఇప్పుడు బదిలీ వేటు పడిన సీఐ సతీశ్ ఒక రకమైన ఆరోపణలు ఎదుర్కోవడం విశేషం. మహబూబాబాద్ టౌన్ ఎస్‌హెచ్‌వో సీటు మరి ఇంకా ఎన్ని రోజులు ఖాళీగా ఉంటుందోనని పట్టణంలో హాట్ టాఫిక్‌గా మారింది. ప్రస్తుతం ఇన్‌చార్జి సీఐగా పని చేస్తున్న రూరల్ సీఐ రమేశ్ విధులు నిర్వర్తిస్తున్నారు. జిల్లా కేంద్రంగా ఉన్న మహబూబాబాద్ టౌన్ పోలీస్‌స్టేషన్‌లో రెగ్యులర్ ఎస్‌హెచ్‌వో లేకపోవడంతో చోరీలతోపాటు నిఘా కొరవడిందని ప్రజలు చెబుతున్నారు.

సైన్స్‌ఫేర్‌లో రాష్ట్రస్థాయి బహుమతి

బహుమతి సాధించిన శ్రీవర్ధిని

గూడూరు, ఫిబ్రవరి 8 : మండలంలోని అరవింద విద్యాలయానికి చెందిన విద్యార్థినికి సైన్స్ ఫేర్‌లో రాష్ట్రస్థాయిలో తృతీయ బహుమతి లభించింది. మండల కేంద్రంలోని అరవింద పాఠశాలకు చెందిన విద్యార్థిని కన్న శ్రీవర్ధిని నెల రోజుల క్రితం జరిగిన జిల్లాస్థాయి సైన్స్ ఫేర్‌లో 'డ్రైవర్స్ యాంటీ స్లీప్ అలారం' అనే ఎగ్జిబిట్‌ను ప్రదర్శించి ప్రథమ బహుమతి పొందింది. ఇదే అంశంపై ఇటీవల ఆన్‌లైన్‌లో నిర్వహించిన పోటీల్లో శ్రీవర్ధిని రాష్ట్రస్థాయిలో తృతీయ బహుమతి సాధించింది. విద్యార్థిని, సైన్స్ టీచర్ కే వెంకటేశ్వర్లును పాఠశాల కరస్పాండెంట్ పింగిళి శ్రీనివాస్ అభినందించారు.

రెండిళ్లలో చోరీ

దంతాలపల్లి, ఫిబ్రవరి 8 : మండలంలోని కుమ్మరికుంట్ల గ్రామంలో గురువారం రెండు ఇండ్లలో చోరీ జరిగింది. బాధితులు తెలిపిన వివరాల ప్రకారం.. గ్రామానికి చెందిన షేక్ షాంద్ మహబూబాబాద్‌లోని అన్నయ్య ఇంటికి వెళ్లాడు. ఈ క్రమంలో ఇంట్లో ఎవరూ లేని సమయం చూసి బుధవారం రాత్రి ఇంటి తాళాలు పగుల గొట్టి ఇంట్లో చొరబడి బీరువా పగుల గొట్టి నగదు, అదే గ్రామానికి చెందిన చామకూరి నర్సయ్య మేడారం జాతరకు వెళ్లగా, ఆయన ఇంట్లో చొరబడిన దొంగలు బీరువా తాళాలు పగుల గొట్టి ఐదు తులాల వెండి పట్టీలు, రూ. 8 వేల నగదును చోరీ చేసినట్లు తెలిపారు. బాధితుల ఫి ర్యాదు మేరకు.. ఎస్సై రమేశ్ బా బు ఘట నా స్థలానికి చేరుకొని పరిశీలించారు. ఈ సం దర్భంగా ఎస్సై మా ట్లాడుతూ ప్రజలు జాతరకు వెళ్లే ముం దు ఇంట్లో నగ దు, బంగారం ఉంచకూడదని తెలిపారు.

కాల్వలో పడి వృద్ధురాలి మృతి

ఇనుగుర్తి, ఫిబ్రవరి 8 : ప్రమాదవశాత్తు కాల్వ లో పడి వృద్ధురాలు మృతిచెందిన ఘటన మం డలంలోని కోమటిపల్లిలో గురువారం సాయం త్రం జరిగింది. ఎస్సై వంశీధర్ కథనం ప్రకారం.. కోమటిపల్లికి చెందిన పొనుగోటి లచ్చమ్మ(85) కట్టుకాల్వ వెంట నడుచుకుంటూ వస్తూ ప్రమాదవశాత్తు కాలు జారి అందులోపడి మృతిచెందింది. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు.

బాధిత కుటుంబాలకు అండగా ఉంటాం



పరామర్శిస్తున్న మాజీ ఎమ్మెల్యే శంకర్‌నాయక్

మహబూబాబాద్ రూరల్, ఫిబ్రవరి 8 : బాధిత కుటుంబాలకు బీఆర్ఎస్ పార్టీ అండగా ఉంటుందని మాజీ ఎమ్మెల్యే బానోత్ శంకర్‌నాయక్ అన్నారు. మండలంలోని జమాండ్లపల్లి గ్రామానికి చెందిన నిమ్మ నర్సయ్య అల్లుడు మృతి చెందగా, గురువారం అతడి కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఈ కార్యక్రమంలో నీలందుర్గేశ్, రాకేశ్‌రెడ్డి, వెంకన్న పాల్గొన్నారు.

మాజీ ఎమ్మెల్యే రెడ్యానాయక్ పరామర్శ..

నర్సింహులపేట, ఫిబ్రవరి 8 : మండలంలోని రూప్లా తండా పంచాయతీ పరిధిలోని మధుతండాలో గుగులోత్ భీమ్లా (70) గురువారం మృతి చెందాడు. విషయం తెలుసుకున్న మాజీ ఎమ్మెల్యే డీఎస్ రెడ్యానాయక్ భీమ్లా మృతదేహానికి పూలమాల వేసి, నివాళులర్పించారు. కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఆయన వెంట లక్ష్మణ్, హచ్చునాయక్ ఉన్నారు.

నివాళులర్పిస్తున్న మాజీ ఎమ్మెల్యే రెడ్యానాయక్

కార్మికుల హక్కులను కాలరాసిన కేంద్రం

మహబూబాబాద్, ఫిబ్రవరి 8 : కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం కార్మికుల హక్కులను పూర్తి కాలరాసిందని ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి రేషపల్లి నవీన్ ఆరోపించారు. గురువారం మూడుకొట్ల సెంటర్‌లోని వీరభవన్‌లో కార్మికుల సమ్మెకు సంబంధించిన గ్రామీణ భారత్ బంద్ వాల్‌పోస్టర్‌ను కార్మికులతో కలిసి ఆయన ఆవిష్కరించారు. ఈ సందర్భంగా నవీన్ మాట్లాడుతూ.. మోదీ ప్రభుత్వం కార్మికులకు వ్యతిరేకంగా నాలుగు లేబర్ కోడ్‌లను ప్రవేశపెట్టిందని ఆవేదన వ్యక్తం చేశారు. కనీస వేతన చట్టాన్ని అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఉపాధి పథకాన్ని బలోపేతం చేసి, స్కీమ్ వర్కర్లను ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలని కోరారు. ఫిబ్రవరి 16న జరుగనున్న సమ్మెలో అన్ని సంఘాల నాయకులు పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మంద శంకర్, వరిపెల్లి వెంకన్న, పెరుగు కుమార్, చింతకుంట్ల వెంకన్న, పుచ్చకాయల రమణ, బిజసక్రాం, రాము, రాంబాబు, బాలు, బాలాజీ తదితరులు పాల్గొన్నారు.

మరుగుదొడ్లు నిర్మించాలి

మహబూబాబాద్ రూరల్, ఫిబ్రవరి 8 : ప్రభుత్వ పాఠశాలల్లో వెంటనే మరుగుదొడ్లను నిర్మించాలని సీపీఐ మండల కార్యదర్శి తండా సందీప్ అన్నారు. గురువారం మండలంలోని ముడుపుగల్ ప్రభుత్వ పాఠశాల ఎదుట విద్యార్థులతో కలిసి నిరసన తెలిపారు. ఈ సందర్భంగా సందీప్ మాట్లాడుతూ.. పాఠశాలకు ప్రహరీ, మరుగుదొడ్ల కోసం రూ.25లక్షలు మంజూరైనా నిర్మించడంలేదన్నారు. మరుగుదొడ్లు లేక విద్యార్థులు ఇబ్బంది పడుతున్నారని, సంబంధిత అధికారులకు ఎన్నిసార్లు చెప్పినా పట్టించుకోవటం లేదన్నారు.

16న జడ్పీ స్థాయీ సంఘాల సమావేశం

మహబూబాబాద్ రూరల్, ఫిబ్రవరి 8 : జిల్లా ప్రజా పరిషత్ స్థాయీ సంఘాల సమావేశాన్ని ఈ నెల 16న నిర్వహించనున్నట్లు జడ్పీ సీఈవో రమాదేవి గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. సమావేశ మందిరంలో ఉదయం 10.30కు సమావేశం ఉంటుందని, జిల్లా ప్రజాపరిషత్ గౌరవ సభ్యులు, అధికారులు హాజరవ్వాలన్నారు.

డీబీఎం-40 కాల్వకు నీటిని విడుదల చేయాలి

కేసముద్రం, ఫిబ్రవరి 8 : కాకతీయ కాల్వ డీబీఎం-40 ద్వారా నీటిని విడుదల చేసి పంటలను కాపాడాలని ప్రభుత్వ సలహాదారుడు వేం నరేందర్‌రెడ్డికి అర్పనపల్లికి చెందిన కామగోని శేఖర్, సుధాకర్ వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ డీబీఎం-40 కాల్వ ద్వారా నీళ్లు రాకపోవడంతో గూడూరు మండలంలోని రాజన్‌పల్లి, తీగలవేణి, లక్ష్మీపురం, గుండెంగ, కేసముద్రం మండలంలోని కాట్రపల్లి, అర్పనపల్లి గ్రామాల చెరువులు ఎండిపోతున్నాయన్నారు. రైతులు సాగు చేసిన పంటలు ఎండిపోయే అవకాశం ఉన్నందున, ప్రభుత్వం స్పందించి నీటిని విడుదల చేయాలని కోరారు.

కనీస వేతన చట్టం అమలు చేయాలి

కేసముద్రం, ఫిబ్రవరి 8: ఇందిరా క్రాంతి పథకంలో పని చేస్తున్న వీవోఏలకు కనీస వేతన చట్టాన్ని అమలు చేయాలని వీవోఏల సంఘం జిల్లా మాజీ అధ్యక్షుడు నెహ్రూనాయక్ గురువారం ఒక ప్రకటనలో ప్రభుత్వాన్ని కోరారు. వీవోఏలను ప్రభుత్వం అనేక రకాల పనుల్లో ఉపయోగించుకుంటున్నదన్నారు. గృహజ్యోతి కార్యక్రమంలో భాగంగా ఇంటింటి సర్వే చేస్తున్నామని, గ్యాస్ నంబర్లను ఆన్‌లైన్‌లో నమోదు చేస్తున్నామని తెలిపారు. ప్రభుత్వానికి సంబంధించిన పనులు చేస్తున్న వీవోఏలకు కనీస వేతన చట్టం అమలు చేయాలని కోరారు.

చెరువు కట్టను పరిశీలించిన తహసీల్దార్

కేసముద్రం, ఫిబ్రవరి 8 : అర్పనపల్లి గ్రామంలోని మన్నెకుంట చెరువు కట్టను గురువారం తహసీల్దార్ దామోదర్ పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. సద్గురు స్టోన్ క్రషర్ మిల్లు యజమాని మన్నెకుంట చెరువు శిఖాన్ని కబ్జా చేశారనే ఫిర్యాదు మేరకు, కలెక్టర్ ఆదేశాలతో విచారణ చేసినట్లు తెలిపారు. మన్నెకుంట చెరువు శిఖం భూమిలో విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్, బోరు, రాళ్లు, కంకర ఉన్నాయని తెలిపారు. వాటిని తొలగించాలని నోటీసులు అందించామని, నివేదికను కలెక్టర్‌కు అందజేస్తామని తహసీల్దార్ తెలిపారు.

కరాటేలో శ్రీజకు బంగారు పతకం

కేసముద్రం, ఫిబ్రవరి 8 : రాష్ట్ర స్థాయి కరాటే పోటీల్లో మండలంలోని శ్రీవివేకవర్ధిని పాఠశాలకు చెందిన మంకు శ్రీజ బంగారు పతకం సాధించినట్లు పాఠశాల కరస్పాండెంట్ చిర్ర యాకాంతంగౌడ్ తెలిపారు. హనుమకొండలో జరిగిన లీ మార్షల్ ఆర్ట్స్‌లో రాష్ట్ర స్థాయి కరాటే పోటీల్లో శ్రీజ ప్రతిభ కనబరిచినట్లు తెలిపారు. గురువారం పాఠశాలలో శ్రీజను ప్రిన్సిపాల్ చిర్ర నరేశ్, గడ్డమీది నవీన్‌కుమార్, పీఈటీ లక్ష్మణ్, సురేందర్‌రెడ్డి, విద్యార్థులు అభినందించారు.

సార్వత్రిక సమ్మెను జయప్రదం చేయాలి

దంతాలపల్లి, ఫిబ్రవరి 8 : కేంద్ర ప్రభుత్వం అనుసరిస్తున్న ఉద్యోగ, కార్మిక, రైతు వ్యతి రేక విధానాలను నిరసిస్తూ ఈ నెల 16న చేపట్టిన సార్వతిక సమ్మెను జయప్రదం చేయాలని సీపీఐ జిల్లా సహాయ కార్యదర్శి ఎన్ సుధాకర్‌రెడ్డి పిలుపునిచ్చారు. గురువారం మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. రైతు వ్యతిరేక చట్టాలను వెంటనే రద్దు చేసి, కార్మికులకు భద్రత చట్టాన్ని తీసుకురావాలన్నారు. ఈ సమావేశంలో మండల కన్వీనర్ వెంకన్న, కృష్ణ, సారయ్య, వెంకన్న, రామ్మూర్తి, యాకయ్య పాల్గొన్నారు.

తాగునీటి సమస్యలు పరిష్కరించాలి

నర్సింహులపేట, ఫిబ్రవరి 8 : వేసవిని దృష్టిలో ఉంచుకుని తాగునీటి ఇబ్బందులు లేకుండా చర్యలు తీసుకోవాలని తహసీల్దార్, గ్రామ ప్రత్యేకాధికారి వివేక్ సూచించారు. బుధవారం మండలంలోని ముంగిమడుగులో పర్యటించారు. ప్రజాపాలనలో దరఖాస్తు చేసుకున్న లబ్ధిదారులు వారి గ్యాస్ నంబర్లు తప్పుగా నమోదు చేశారని, వారి వివరాలు సేకరిస్తామని తెలిపారు. అదే విధంగా గ్రామాల్లో చెత్తాచేధారం లేకుండా జీపీ కార్మికులతో శుభ్రం చేయించాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీవో సోంలాల్, జీపీ సిబ్బంది ఉన్నారు.

వివరాలు పకడ్బందీగా నమోదు చేయాలి

బయ్యారం, ఫిబ్రవరి 8: మహాలక్ష్మి పథకంలో భాగంగా గ్యాస్ సిలిండర్లకు ప్రభుత్వం అందించే రాయితీ కోసం పకడ్బందీగా వివరాలు నమోదు చేయాలని మండల ప్రత్యేకాధికారి లక్ష్మీనారాయణ, ఎంపీడీవో సత్యనారాయణరెడ్డి తెలిపారు. గురువారం మండలంలోని ఉప్పలపాడు, వెంకట్రాంపురం గ్రామాల్లో పర్యటిస్తున్న ప్రజాపాలన బృందాల పనితీరును ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా ఎంపీడీవో మాట్లాడుతూ దరఖాస్తుదారుడికి సంబంధించిన గ్యాస్ కనెక్షన్ నంబర్, కంపెనీ పేరు వంటి పూర్తి వివరాలు నమోదు చేయాలన్నారు.

టీపీటీఎఫ్ మహాసభలను జయప్రదం చేయాలి

మహబూబాబాద్ రూరల్, ఫిబ్రవరి 8 : ఖమ్మంలో ఈ నెల 11, 12న నిర్వహించనున్న టీపీటీఎఫ్ ద్వితీయ విద్య, వైజ్ఞానిక మహాసభలను జయప్రదం చేయాలని జిల్లా ఉపాధ్యక్షుడు బలాష్టి రమేశ్ పిలుపునిచ్చారు. గురువారం పట్టణ కేంద్రంలోని ప్రాథమికోన్నత బాలుర పాఠశాలలో మహాసభల పోస్టర్, కరపత్రాలను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యారంగ సమకాలిన అంశాలపై ఉపాధ్యాయుల్లో చైతన్యం నింపేందుకు ఈ మహాసభలను నిర్వహిస్తున్నట్లు చెప్పారు. జిల్లా నుంచి అధిక సంఖ్యలో ఉపాధ్యాయులు పాల్గొనాలని కోరారు. మండల అధ్యక్షుడు ఉపేందర్, ప్రధాన కార్యదర్శి విద్యాసాగర్, శ్రీనివాస్, వసంత, వెంకటేశ్వర్లు, వరలక్ష్మి పాల్గొన్నారు.

మాజీ సర్పంచులకు ఆత్మీయ వీడ్కోలు

నెల్లికుదురు, ఫిబ్రవరి 8 : తమ ఐదేళ్ల పదవీ కాలంలో సర్పంచులు అందించిన సేవలు మరువలేనివని ఎంపీపీ ఎర్రబెల్లి మాధవి, ఎంపీడీవో శేషాద్రి అన్నారు. మండలంలోని ఎంపీడీవో కార్యాలయ సమావేశ మందిరంలో గురువారం వారికి ఆత్మీయ వీడ్కోలు సన్మాన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. గ్రామాల్లో ఎలాంటి సమస్యలున్నా సర్పంచ్‌లు తమ ఇంట్లో సమస్యగా భావించి పరిష్కరించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపీవో పార్థసారధి, ఎంపీటీసీలు వెన్నాలకు వాణి, అనిల్, గుట్టయ్య, మాజీ సర్పంచ్‌లు, పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.

ఆత్మీయ వీడ్కోలు సన్మానం పొందిన సర్పంచులతో ఎంపీపీ, ఎంపీడీవో, ఎంపీవోలు